సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

| సంపుటి : 02 | సంచిక : 166 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | మంగళవారం, 11 నవంబర్ 2025 | పేజీలు : 04 |
|---|---|---|---|---|



ఆర్మీ రిక్రూట్‌మెంట్

## ర్యాలీ షురూ

3 లో





సమస్యల పరిష్కారానికి

## స్పెషల్ డ్రైవ్

- కలెక్టర్ రిజ్వాన్ బాషా

3 లో

కనులపండువగా రామయ్య

# కళ్యాణం

- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కడియం
- భక్తులతో కిటకిటలాడిన జీడికల్

**జనగామ, మన చౌరాస్తా :** కోరిన కోరికలు తీర్చే దేవుడు జీడికంటి వీరచల రామచంద్రస్వామి తిరుక్కల్యాణం వేడుక సోమవారం కనులపండువగా సాగింది. స్వామివారి కల్యాణం ఆధ్యంతం రామనామ స్మరణతో మార్మోగింది. శ్రీరామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన స్వామివారి కల్యాణానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యంత వైభవంగా రామచంద్ర స్వామివారి కళ్యాణం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత రెండేళ్లలో ఆలయ అభివృద్ధికి రూ.కోటి 10 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. అలాగే జనగామ నుంచి జీడికల్ వరకు రూ.8 కోట్ల 30 లక్షలతో రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు, శ్రీరామ నవమి నాటికీ ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. ఆలయ అభివృద్ధి కోసం రూ.5 కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆమోదం రాగానే ఆలయ అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. ఆలయం ప్రాశస్త్యాన్ని గుర్తించి ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించాలని కోరారు. ఇప్పటికే నా పిలుపు మేరకు కొంత మంది దాతలు విరాళాలు అందజేశారని తెలిపారు. దాతలు ఇచ్చే విరాళాలు ఆలయ అభివృద్ధికి మాత్రమే వినియోగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, జనగామ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, లింగాలఘణపురం తహసీల్దార్ రవీందర్, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మరిన్ని చిత్రాలు 2వ పేజీలో..




wanted

విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా


The Complete News way





















# ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ షురూ

**హనుమకొండ, మన చౌరాస్తా :** డీడీజీ (స్టేట్స్), జోనల్ రిక్రూటింగ్ ఆఫీస్, చెన్నై మరియు డైరెక్టర్ రిక్రూటింగ్, ఏఆర్ఓ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ సోమవారం ఉదయం హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో (జేఎన్ఎస్) ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సుమారు ఉదయం 2:30 గంటలకు సైన్యాధికారుల సమక్షంలో ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమం అనంతరం ఆదిలాబాద్ మరియు వనపర్తి జిల్లాల అభ్యర్థులకు రన్నింగ్ పోటీలు నిర్వహించారు. ఈ రెండు జిల్లాల నుండి 794 మంది వ్రాత పరీక్షలో అర్హత సాధించగా, 624 మంది హాజరై హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో ఫిజికల్ ఫిట్నెస్ మరియు ఇతర పరీక్షల్లో పాల్గొన్నారు. సైన్యాధికారుల ప్రకారం, తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల అభ్యర్థులు ఇప్పటికే వ్రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, నవంబర్ 10 నుండి 22 వరకు ఫిజికల్, ఫిట్నెస్ మరియు మెడికల్ పరీక్షలను హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో ఎదుర్కోనున్నారు.ఈ కార్యక్రమానికి సైన్యాధికారులు, జిల్లా యువజన మరియు క్రీడా అధికారి అశోక్ కుమార్ హాజరయ్యారు.







# రెడీ.. వన్..టూ..త్రీ..

ఒకే.. రెడీ.. వన్.. టూ.. త్రీ.. అంటూ.. జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ కెమరాతో సందడి చేశారు. సోమవారం జీడికల్‌లో జరిగిన సీతారాముల కల్యాణానికి డీసీపీ హాజరయ్యారు. వేడుకల్లో ఓ ఫొటోగ్రాఫర్ కెమరాను డీసీపీ ఆసక్తిగా పరిశీలించి ఇలా భక్తుల ఫొటోలు తీశారు. - మన చౌరాస్తా, ఫొటో గ్రాఫర్





# సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిష్కరించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్ వినతులను స్వీకరించారు. అనంతరం వివిధ అంశాల మీద జిల్లా అధికారులతో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయిలో పరిష్కరించాలన్నారు. ఈ నెల 13న కలెక్టరెట్‌లోని ఉద్యోగులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వారికి కలెక్టరెట్ లో మెడికల్ క్యాంపు నిర్వహణ ఉంటుందని, దీనిని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా అధికారులు, మండల స్పెషల్ అధికారులు, తహసీల్దార్లు ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షణ చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా కొనుగోళ్లు జరగడంతో పాటు.. అన్ని రిజిస్టర్ల నిర్వహణ సవ్యంగా ఉండేలా చూడాలన్నారు. మండల స్పెషల్ అధికారులు వారి పరిధిలోని పాఠశాల లను అలాగే అన్ని సంక్షేమశాఖల అధికారులు వారికి సంబంధించిన హాస్టళ్లను సందర్శించి, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెడుతున్నారా లేదా అని పరిశీలించాలన్నారు. చలి తీవ్రత మొదలైన నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. దిక్సూచి కార్యక్రమంలో భాగంగా మొదలుపెట్టిన మెడికల్ క్యాంపుల ను త్వరగా పూర్తి చేయాలన్నారు. కొత్తగా వచ్చిన ఎంపీడీఓలకు ఇందిరమ్మ ఇల్లు, జిల్లా గ్రామీణభివృద్ధి, వివిధ శాఖలకు చెందిన అంశాల మీద వారికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, ట్రైని స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ తేజస్విని, డీఆర్డీ వో పీడీ వసంత, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్ పాల్గొన్నారు.



# బాల్య వివాహాన్ని అడ్డుకున్నరు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన ఓ బాలిక (16)కు ఈ నెల 13న పెళ్లి చేసేందుకు తల్లిదండ్రులు యత్నించారు. విషయం తెలుసుకున్న చైల్డ్ లైన్, ఐసిడిఎస్ అధికారులు బాలిక ఇంటికి వెళ్లి వివాహాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బాలిక తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అమ్మాయికి 18 సంవత్సరాలు నిండాకే వివాహం చేయాలని సూచించారు. బాల్య వివాహం చేయడం వల్ల జరిగే అనర్ధాలను తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం బాలికను బాల సదనంకు తరలించారు. ఇందులో సిడిపిఓ స్వరూప, డిప్యూటీ తహసీల్దార్ సూర్య, ఐసిపిఎస్ అధికారిని సునీత, చైల్డ్ సూపర్వైజర్ ప్రభ, పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల, ఏఎస్‌టీయూ ఎం.డి సమూయుద్దిన్, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వర్ పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** మొంథా తుపానుతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుమ్మడి రాజుల రాములు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో నష్టపోయిన వరి, మొక్కజొన్న, పత్తి తదితర పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూరియా కొరతతో ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు తుపానుతో మరింతగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి, ఎకరాకు కనీసం రూ.50 వేల నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులు నిరాశలో ఉన్న తరుణంలో ప్రభుత్వం దృష్టి సారించి వెంటనే సహాయం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అజ్మీరా బిక్షపతి, మండల కమిటీ సభ్యులు భూనాద్రి వెంకటేశ్వర్లు, బానోతు తిరుపతి, బానోతు రాజు, వేలు రజిత తదితరులు పాల్గొన్నారు.



# తేమ తగ్గించి ధాన్యం తీసుకురావాలి

## జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ

**వరంగల్, మన చౌరాస్తా :** ప్రస్తుత సీజన్‌లో వరి ధాన్యం కొనుగోలు కార్యక్రమం సజావుగా సాగేందుకు రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు ఇంటి వద్ద గాని, పొలం వద్ద గాని బాగా ఎండబెట్టి, శుభ్రపరచి తీసుకురావాలని జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ సూచించారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం నాణ్యత ప్రమాణాలు బాగుండాలని తెలిపారు. తేమ శాతం 17 శాతం కన్నా తక్కువగా ఉండాలి. మట్టి పేల్లలు ఒక శాతం, చెత్త చెదారము ఒక శాతం, రంగు మారిన లేదా మొలకెత్తిన ధాన్యం 5 శాతం, తాలు 3 శాతం, ఇతర రకాల వడ్లు 6 శాతం లోపు ఉండాలి అని అన్నారు. ఈ నాణ్యత ప్రమాణాలకు లోబడే ధాన్యాన్నే కొనుగోలు కేంద్రాలలో స్వీకరించబడుతుందని ఆమె తెలిపారు.అందువల్ల రైతులు తమ ధాన్యాన్ని బాగా ఎండబెట్టి, చెత్త చెదారాలను తొలగించి, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు సుకురావాలని జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ సూచించారు.

# సాహిత్య రంగానికి తీరని లోటు



**చేర్యాల, మన చౌరాస్తా :** ప్రముఖ రచయిత, తెలంగాణ గాయకుడు అందెశ్రీ (64) ఆకస్మిక మరణం సాహిత్య రంగానికి, చేర్యాల ప్రాంతానికి తీరని లోటని, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, చేర్యాల ప్రాంత పరిరక్షణ కమిటీ కన్వీనర్ పందిల్ల నర్సయ్య అన్నారు. ఆయన మృతి పట్ల సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరు పేద కుటుంబంలో జన్మించిన అందెశ్రీ అంచలంచెలుగా ఎదుగుతూ డాక్టరేట్ లతోపాటు అనేక గౌరవ పురస్కారాలు అందుకుని, అనేక అభ్యుదయ గీతాలు రచించారని, ఈ కాలపు వాగ్గేయకారులలో అందెశ్రీ ఒకరని, వారి మరణం సాహిత్య రంగానికి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతమైన జయ జయహే తెలంగాణ జననీజయ కేతనం, మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు అనే గేయాలతో తెలంగాణ ప్రజలను చైతన్యం చేసి ప్రపంచానికి వన్నె తెచ్చిన మహాకవి అందెశ్రీ అని ఆయన సేవలను కొనియాడారు. అయన చేర్యాల ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టకరమన్నారు. అందెశ్రీ చిరకాల కోరికైన చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా సాధించాలని అనేకసార్లు ప్రజా సంఘాల నాయకులతో చర్చించే వారని గుర్తు చేశారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు జర్నలిస్టులు చింతల విజయ్ కుమార్, తౌట పశుపత్, పెండ్యాల రాజు, కత్తుల భాస్కర్ రెడ్డి, పొన్నబోయిన మహేందర్, నీరటి చందు, శ్రీనివాస్, ఎబ్నేజర్, పీ. నరహరి, ఇప్పకాయల నందిని, రాజూనందన్ పాల్గొన్నారు.



# చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** రైతులు పండించి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ తెలిపారు. రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సోమవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కంచనపల్లి పీఏసీఎస్ పాలకవర్గం, రైతులు నూతన భవనం నిర్మాణం కోసం వారు కోరగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య సహకారంతో మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, కంచన పల్లి పీఏసీఎస్ చైర్మన్ అయితే జయ రాములు, డీసీసీ బ్యాంకు ఆడిటర్ ఉమ శంకర్, ఏఈవో కరుణాకర్, సీఈవో ప్రశాంత్, రఘునాథపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి, పీఏసీఎస్ పాలక వర్గ సభ్యులు మూడ ధర్మ నాయక్, కడుదుల విజయ్, పాసులు ఏలీయా, మహేష్, వెంకటేశ్వర్లు, చల్ల ధర్మారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు పర్ష సిద్దేష్, ఎండీ భాష్మియా, తోటకూరి రమేష్ యాదవ్, బండ కుమార్,నామాల శ్రీనివాస్,బోట్ల నర్సింగరావు , శీలం కొండల్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లోనే సోమాజి, సీనియర్ నాయకులు లోనే రవీందర్, రంగోజు ఈశ్వరయ్య, కడుదుల హరినాథ్, వల్లాల పురుషోత్తం, గొల్లూరి ఏలీయా, ఓరుగంటి మనోహర్, మదరపు తిజు, భిక్షపతి, శ్రవణ్, వాడపల్లి జానీ, లోనే నితిన్, తాళ్ళపల్లి సందీప్, రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా కుమార్

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా ఎర్రగొల్లపహాడ్ గ్రామానికి చెందిన పలమాకుల కుమార్ తెలంగాణ రోప్ స్కిప్పింగ్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని పల్లవి మోడల్ స్కూల్‌లో జరిగిన తెలంగాణ రోప్ స్కిప్పింగ్ జనరల్ బాడీ సమావేశంలో కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి అనేక మంది విద్యార్థులను రోప్ స్కిప్పింగ్ పోటీల్లో శిక్షణలు ఇచ్చి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించేలా ప్రోత్సహిస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రభుత్వ జూనియర్ కాలేజీలో డీఐఈవో తనిఖీలు

**చేర్యాల, మన చౌరాస్తా :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సోమవారం రోజున సిద్దిపేట డిఐఈఓ కే. రవీందర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. అర్ధవార్షిక పరీక్షలు జరుగుతున్న క్రమంలో పరీక్ష గదులను పరిశీలించారు అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ సిలబస్ ఏ విధంగా జరుగుతుందని పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవుతున్నారని వారిని అడిగి తెలుసుకున్నారు, కళాశాలకు రెగ్యులర్ గా రావాలని ఒకగొప్ప లక్ష్యంతో కష్టపడి చదివి మీకు మీ తల్లిదండ్రులకు కళాశాలకు పేరు తేవాలని అన్నారు. కళాశాల అడ్మిషన్ రికార్డ్, స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్, టీచింగ్ డైరీస్ వివిధ రికార్డులను పరిశీలించి రికార్డుల పనితీరును చూసి ప్రిన్సిపాల్ ఎన్. జ్యోతిని మరియు అధ్యాపక బృందాన్ని అభినందించారు. విద్యార్థులు హాజర్ శాతాన్ని పెంచాలని రాబోయే విద్యా సంవత్సరానికి విద్యార్థుల అడ్మిషన్ల శాతాన్ని పెంచాలని సూచించారు.



# చిన్న రామన్‌చర్ల రెడ్డి సంఘం నూతన కమిటీ ఎన్నిక

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండలంలోని చిన్న రామన్ చర్ల గ్రామ రెడ్డి సంఘం సభ్యులచే నూతన కమిటీ ఎన్నిక సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సంఘం అధ్యక్షులుగా మంద కమలాకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా గుర్రాల రాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పాతూరి రామచంద్రారెడ్డి, డిప్యూటీ కార్యదర్శిగా వంగ నర్సిరెడ్డి , కార్యవర్గ సభ్యులు పురుమ రామిరెడ్డి, సిద్ధారెడ్డి , రామచంద్రారెడ్డి , దాసరి కరుణాకర్ రెడ్డి, రాంరెడ్డి పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మల్లన్నను దర్శించుకున్న మెదక్ అడిషనల్ ఎస్పీ

**కొమురవెల్లి, మనచౌరాస్తా :** మెదక్ జిల్లా అడిషనల్ మెదక్ ఎస్పీ మహేందర్ సోమవారం కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు స్వామివారి ప్రసాదం శేష వస్త్రం, స్వామివారి చిత్రపటాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయానికి దర్శనం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు మహాదేవుని మల్లికార్జును, స్థానాచారి మల్లయ్య స్వామి, అర్చకులు చిన్న మల్లికార్జున్, బసవేశ్వర్, మటం జగదీశ్వర్, స్థానిక ఎస్సై రాజు పాల్గొన్నారు.



# ఎంపీడీవోపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండల ఇన్‌చార్జి ఎంపీడీవోగా పనిచేస్తున్న ఎ.వెంకటమల్లికార్జున్ తమను మామూళ్ల పేరుతో మాసికంగా వేధిస్తున్నాడని పంచాయతీ కార్యదర్శులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం వారు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాకు ఫిర్యాదు చేశారు. ఎంపీడీవో ఒక్కో కార్యదర్శి వద్ద నుంచి ప్రతి నెల రూ.3 వేలు వసూలు చేస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎంపీడీవో నుంచి తమను కాపాడాలని సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో కలెక్టర్‌తో పాటు డీపీవోకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బచ్చన్నపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 18 మంది పంచాయితీ సెక్రటరీలు పాల్గొన్నారు.